పత్రికాప్రకటన                                                                 కాకినాడ, జూలై 30, 2019.

**స్పందన అర్జీల పరిష్కారంలో ప్రజల మన్ననలు పొందాలి.**

**జిల్లాలో ఇసుక కొరత లేకుండా చూడాలి.**

**గ్రామ సచివాలయాలు ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలి.**

**జిల్లా కలక్టర్లు, ఎస్.పి.లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో – సి.యం.జగన్మోహన్ రెడ్డి.**

అర్జీదారులు తాము దరఖాస్తు చేసుకునే అర్జీలకు ప్రభుత్వం సానుకూల ధృక్పదంతో పరిష్కరించడం ద్వారా స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందనీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు.

మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఎస్.పి. అద్నాన్ నయీమ్ అస్మి, జేసి లక్ష్మీశ లు కలక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భముగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అర్జీల పరిష్కారం సంతృప్తికరంగా జరిగిసతే స్పందన కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు.జిల్లాల్లో స్పందన కార్యక్రమాలు జరిగే విధంగా ఆయా కలక్టర్లు పర్యవేక్షణ వుండాలన్నారు. స్పందనమ అర్జీలపై తహశిల్దార్లతో కలక్టర్, జేసిలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలన్నారు. ప్రభుత్వ కార్యలయాల్లో అవినీతి అనేది సహించేది లేదన్నారు. స్పందన కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, గడువులోపు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకుని ఇళ్ళ స్థలాలకు కావలసిన ప్రభుత్వ భూమిని సేకరించే విధంగా యంత్రాంగం పని చేయాలన్నారు. ఉగాది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయవలసి ఉందన్నారు. ఇప్పటి నుండే లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఎంత మంది లబ్దిదారులు వున్నారు, ఎంత భూమి సేకరించాలనే వివరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. దీని కోసం బృహత్తరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని, దీనిపై కలక్టర్లకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

సెప్టెంబర్ 5వతేదీ నుండి నూతన ఇసుక విధానం ప్రవేశపెట్టే నేపధ్యంలో ప్రస్తుతం జరిగే పనుల్లో ఇసుక సమస్య లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మధ్యాహ్నం భోజనం పధకంలో అందించే కోడిగ్రుడ్లు, ఆహారం నాణ్యతా ప్రమాణాలతో ఉండాలన్నారు. కోడి గ్రుడ్లు సేకరణ, పంపిణీ జిల్లా కలక్టర్ల పరిధిలో తీసుకొవస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా కోడిగ్రుడ్ల సేకరణ , పంపిణీ విధానం ఉండేదని, దీనిని రద్దు చేస్తున్నామని ముఖమంత్రి అన్నారు.

రాష్ట్రంలో గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల ఏర్పాటుకు అనువైన భవనాలు గుర్తించాలని కలక్టర్లకు సి.యం.సూచించారు. ఈ సచివాలయాలలో ఇంటర్నెట్, కంప్యూటర్, ప్రింటర్ వంటి సౌకర్యాలు ఏర్పాటుకు అనువుగా వుండాలని అన్నారు. లబ్దిదారులకు ఏ కార్డునైనా 72 గంటల్లోపులో అందించే విధంగా ఈ సచివాలయాలు పని చేస్తాయన్నారు. గతంలో సూచించిన విధంగా ప్రతీ పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీయం సూచించారు. వ్యర్ధపదార్ధాల నిర్వహణలో భాగంగా ఎఫ్.ఎస్.టి.పి.ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, వీటిని ఏర్పాటు చేయడంలో పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో ఏర్పాటు చేసిన ఎఫ్.ఎస్.టి.పి.ల పని తీరును పరిశీలించాలని సూచించారు.

రాష్ట్రంలో ఉన్న అన్ని సీవేజ్ ప్లాంట్స్, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్ నిర్వహణ సజావుగా ఉండాలన్నారు. సజావుగా లేనివాటిని మరమ్మత్తులు చేయించాలన్నారు. వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, వైద్య సేవలు, నేడు వున్న పరిస్థితిని చూపే ఫోటోలు, తదనంతర ఫొటోలను అప్ లోడ్ చేయాలన్నారు. ప్రతీ పట్టణ ప్రాంతాల్లో చిన్న సీవేజ్ ప్లాంట్స్ తప్ప నిసరిగా ఉండాలని, వీటికి కావలసిన స్థలాలను రెవెన్యూ అధికారులు గుర్తించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా కలక్టర్లకు పలు ఆదేశాలు జారీ చేసారు.

జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో ఎఫ్.ఎస్.టి.పి. ప్లాంటేకు కావలసిన స్థలాలను గుర్తించడం జరిగిందని, ఇంకా రెండు గుర్తించవలసి వుందని తెలియజేస్తూ, ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపు చేయాలని కలక్టర్ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

( సమాచార శాఖ చే జారీ)